క్లుప్తంగా

శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలి

నడిగూడెం : శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలని మునగాల సీఐ వీర రాఘవులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. ఆయన వెంట స్థానిక ఎస్ఐ ఏడుకొండలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కోదాడరూరల్ : కోదాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాయంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విజయశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు 10 గంటలకు హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

నేటికి వాయిదా..

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం కోరం పూర్తి కాకపోవడంతో గురువారానికి వాయిదా పడినట్లు ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

పుస్తకం అందజేత

హుజూర్‌నగర్ : మనోహర్ చిమ్మని రచించిన కేసీఆర్ (ద ఆర్ట్ ఆఫ్ పాలిటిక్స్) పుస్తకాన్ని బుధవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గెల్లి రవికి సోషల్ యాక్టీవిస్టు ముక్కా పృథ్వీకుమార్ అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అమరబోయిన సతీష్, నాయకులు గాయత్రి భాస్కర్, ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.

నీరా ప్రాజెక్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడరూరల్ : ప్రభుత్వం మే మొదటి వారం ప్రారంభించనున్న నీరా ప్రాజెక్ట్‌ను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండ, కాపుగల్లు, తొగర్రాయిలో నీరా తీసే విధానంపై గీత కార్మికులకు మరింత అవగాహన కల్పించి మాట్లాడారు. నీరాలో అనేక పోషకాలు ఉంటాయని, ఈ కేంద్రాల ఏర్పాటు చేసుకునే హక్కు గౌడ కులస్తులకు ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో కాసాని వీరబాబుగౌడ్, ఎరగాని నాగేషుగౌడ్, బుచ్చిరాములుగౌడ్ ఉన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్మికుల కష్టాలపై పాట చిత్రీకరణ

హుజూర్‌నగర్ : కార్మిక శక్తి వెలకట్టలేనిదని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బాదే నరసయ్య అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో కార్మికుల కష్టాలపై పాట చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కష్టానికి తగిన ఫలితం అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కెమెరామెన్ సాయి, సీతారాములు, శ్రీను, కుమారి, సైదమ్మ, రమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో అభివృద్ధి పనులకు పెద్దపీట



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గెల్లి రవి

హుజూర్‌నగర్ : పట్టణంలోని 4వ వార్డులో రూ.3 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గెల్లి రవి, కౌన్సిలర్ వి.నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని 3వ వార్డులో రూ.25 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి పరిశీలించారు. ఆయా కార్యక్రమాలలో నరసయ్య, రాములు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



పంపిణీ చేస్తున్న శ్రీనివాసరెడ్డి

కోదాడరూరల్ : మండల పరిధిలోని గుడిబండ, కాపుగల్లులో ఉపాధి హామీ కూలీలకు బుధవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. గుడిబండలో పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. పనుల వద్ద కూలీలకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నడిగూడెం : తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సిరిపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు– మన బడి కింద రూ.71 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ముస్లింలకు రంజాన్ తోఫాను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాధికారి ఎండీ.సలీం షరీఫ్, సర్పంచ్ మొక్క లక్ష్మీవీణ, ఎంపీటీసీ శెట్టి జ్యోతి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కాసాని వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, బీఆర్ఎస్ నాయకులు అంజనేయులు, చలపతి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, మైనార్టీ వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గల మజీద్ ఆవరణలో మండల వ్యాప్తంగా నిరుపేదలైన 170 మంది ముస్లింలకు రంజాన్ తోఫా అందజేసి మాట్లాడారు. మండల కేంద్రంలో మైనార్టీ వర్గాల ప్రార్థన మందిరానికి ప్రభుత్వం నుంచి స్థలం కేటాయించేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ జవహర్, స్థానిక సర్పంచ్ చింతకాయల ఉపేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మండల నాయకులు సుంకర



మునగాలలో ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

అజయ్‌కుమార్, నల్లపాటి శ్రీనివాస్, యుగంధర్ రెడ్డి, శ్రీనివాసయాదవ్, ముస్లిం మత పెద్దలు, అధికారులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాటసారుల దాహార్తి తీర్చేందుకు దోహదం

కోదాడఅర్బన్ : వేసవి తాపం నుంచి బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహద పడుతాయని, ఔత్సాహికులు, స్వచ్ఛంద సంస్థలు మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా థియేటర్ బజారులో బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుడిగం జయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్, బుడిగం రాజేష్‌లు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సుందరి వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాస్, బొలిశెట్టి కృష్ణయ్య, కౌన్సిలర్ కోట మధు, మైసా రాంబాబు, ఓరుగంటి నవీన్, బుడిగం రాజేష్, నరేష్, నవీన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

కోదాడరూరల్ : రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తమకున్న భూమిలో కొంత మేర ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. వరితో పోల్చుకుంటే ఆయిల్ పామ్ సాగుకు పెట్టుబడి తక్కువని, లాభాలు అధికంగా ఉంటాయని తెలిపారు. ఈ పంటకు తెగుళ్ల బెడద తక్కువని, ఎకరానికి సంవత్సరానికి రూ.లక్షన్నర వరకు ఆదాయం పొందవచ్చని అన్నారు. ఈ పంట సాగు చేసే రైతులకు మొక్కల పంపిణీ నుంచి వచ్చిన దిగుబడిని పరిశ్రమ వద్దకు తరలించే వరకు ప్రభుత్వం అనేక విధాలుగా సబ్సిడీ ఇస్తుందని అన్నారు. ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీధర్, సర్పంచ్ లంకెల అలివేలు మంగమ్మ, ఏడీఏ వాసు, ఏఓ రజిని, ఏఈఓలు, రైతులు ఉన్నారు.



కోదాడఅర్బన్ : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

పూలమ్మకు నివాళి

మోతె : మండ పరిధిలోని కరక్కాయలగూడెం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నూకల మధుసుదన్‌రెడ్డి తల్లి పూలమ్మ అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ బుధవారం పూలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు శీలం సైదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే మెరుగైన సౌకర్యాలు

- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మఠంపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ముస్లిం మైనార్టీలకు మెరుగైన సౌకర్యాలు సమకూరాయని నల్లగొండ ఎంపీ, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పెదవీడు గ్రామ మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు, కులాలు, మతాలకు తగిన ప్రాధాన్యం కల్పించామన్నారు. కానీ, ప్రస్తుతం ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మతాలు, కులాల మధ్య ఘర్షణలు సృష్టించేలా పాలన సాగిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు పెంచామన్నారు. ముఖ్యంగా హుజూర్‌నగర్ ప్రాంతంలో తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా చేపట్టిన అభి



మఠంపల్లి మండలం పెదవీడులో మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వృద్ధి పనులు తప్ప ప్రస్తుత ప్రభుత్వ హయాంలో చేసింది శూన్యమన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి, మంజీనాయక్, కరీమ్, సైదులు, సోములుగౌడ్, ఆదినారాయణరెడ్డి, బాబు, రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నేరవేర్చుతున్నా : ఎమ్మెల్యే

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధే ప్రధాన లక్ష్యమని, తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేర్చుతున్నానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో రూ. 3.49 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పెంచికల్‌దిన్న– బూరుగులతండా మధ్య గల వంతెన నిర్మాణానికి రూ. 42 లక్షలు, నేరేడుచర్ల– దాచారం రోడ్డు పనులకు రూ. 2.81 కోట్లు, రూ. 20 లక్షలతో చేపట్టే పెంచికల్‌దిన్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతిభిక్షం, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి లింగయ్య, పీఏసీఎస్ చైర్మన్ అనంతు శ్రీనివాస్, శాఖమూరి శ్రీకాంత్, సర్పంచ్ సుంకరి వాణిశ్రీరామ్మూర్తి, ఎంపీఓ విజయకుమారి, పంచాయతీ ఏఈ మధు తదితరులున్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

మత సామరస్యానికి ఇఫ్తార్ విందు ప్రతీక అని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి నేరేడు



నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

చర్ల టౌన్ హాల్‌లో నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల ముస్లింలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, ఎంపీపీ జ్యోతిభిక్షం, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వీరయ్య, సైదులు, తహసీల్దార్లు సరిత, కార్తీక్, శ్రీదేవి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం ఎంతో పవిత్రమైంది



ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు

హుజూర్‌నగర్ : ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు అన్నారు. పట్టణంలోని ఉస్మానియా మసీద్‌లో బుధవారం రఘు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ 1.50 లక్షలతో మసీదులో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మసీదుకు అవసరమైన రెండు ఏసీలు ఏర్పాటు చేస్తామని, ఖబరస్తాన్ వద్ద గది నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లింలు అజీజ్ పాషా, బాజీ ఉల్లా, రసూల్, సైదా మేస్త్రి, సలీమ్, మొయిన్, రహీం, ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.వెంకన్న, కె.శివారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలను కాపాడాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఈదయ్య

చిలుకూరు : గ్రామాల్లోని నర్సరీల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ ఈదయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాయలంలో మండల స్థాయిలో ఉపాధి హామీ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ నర్సరీలలో పెంచుతున్న మొక్కలు, పల్లె ప్రకృతి వనాల్లో చెట్లు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని, పనుల చోట కూలీలకు వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ పాండుయాదవ్, ఏపీఓ నిర్మల, ఈసీ మాధవి, టీఏలు స్రవంతి, గిరిప్రసాద్, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరిస్తా

- మాజీ ఎమ్మెల్యే పద్మావతి

అనంతగిరి : గ్రామాల అభివృద్ధికి సహకరిస్తానని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గొండ్రియాల గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, నాయకులు రేవూరి వెంకటాచారి, గొట్టుముక్కల బాబురావు, నెల్లూరు వెంకటప్పయ్య, శేషయ్య, వినయ్, ఏటుకూరి రమేష్, పుల్లయ్య, జనార్దన్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

చిలుకూరు : మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన వేమూరి వెంకటయ్య, షేక్ పాషామియా, ఆలేటి శ్రీనులు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. దీంతో బుధవారం మృతుల కుటుంబసభ్యులను కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, గ్రామ పెద్దలు నాయకులు వేమూరి సురేష్, వేమూరి నాగేశ్వరరావు, నలబోతు సత్యనారాయణ, మీసాల లింగయ్య, రాయభారపు వెంకటేశ్వర్లు, గోపతి సత్యం, చిన వెంకయ్య, భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి : సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

బీఎస్పీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పలు పార్టీల నాయకులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, ఏర్నేని బాబు, పారా సీతయ్యలతో కలిసి సర్వమత ప్రార్థనల అనంతరం ప్రారంభించి మాట్లాడారు. విభిన్న మతాలు, కులాల ఐక్యతకు భారతదేశం నిదర్శనమన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు భాస్కర్, ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, నయీం, వేద పండితులు విష్ణుబొట్ల హరిప్రసాద్‌శర్మ, పాస్టర్ సైమన్, బీఎస్పీ ఈసీ సభ్యుడు కొండ భీయమ్యగౌడ్, పిడమర్తి దశరథ, మల్లేష్ తదితరులు ఉన్నారు.



కోదాడరూరల్ : ఇఫ్తార్ విందును ప్రారంభిస్తున్న పిల్లుట్ల శ్రీనివాస్

మహిళలు ఆర్థికస్వావలంబన సాధించాలి



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

నేరేడుచర్ల : మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికస్వావలంబన సాధించాలని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బిక్కసాని కృష్ణకుమారి భవనంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సుంకర క్రాంతికుమార్, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, రామస్వామి, శ్రీనివాస్, రామకృష్ణ, విశ్వనాథ్, లక్ష్మారెడ్డి, సావిత్రి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, సుంకరబోయిన శ్రీరామ్మూర్తి తదితరులున్నారు.

25 నుంచి విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె



సమావేశంలో పాల్గొన్న విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు

హుజూర్‌నగర్ : తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25 నుంచి నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని విద్యుత్ ఆర్టిజన్ల సంఘం నాయకులు కోరారు. బుధవారం పట్టణంలోని వాసవి భవన్‌లో నిర్వహించిన డివిజన్ ఆర్టిజన్‌ల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్‌లకు విద్యార్హతలను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టిజన్‌లు శంకర్, పి.శ్రీనివాసరావు, ఎంపీఎస్ చార్యులు, వి.సైదులు, భూపాల్‌రెడ్డి, హఫీజ్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని జేపీఎస్‌ల నిరసన

హుజూర్‌నగర్‌రూరల్ : నాలుగేళ్ల సర్వీస్ పూర్తయినందున తమను రెగ్యులరైజ్ చేయాలని వేపలసింగారం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఐతగాని నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జూనియర్ కార్యదర్శులపై ఉన్నతాధికారులు ఆజమాయిషి పెంచి ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు గ్రామాల్లో ఉండాలని కఠిన నిబంధనలు పెట్టడంతో పని ఒత్తిడితో 40 మంది జూనియర్ కార్యదర్శులు ఆత్మహత్యలు, ప్రమాదాలకు గురై మృతి చెందారని ఆరోపించారు. దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని అవేదన వ్యక్తం చేశారు. జూనియర్ కార్యదర్శులు బొమ్మగాని నరేష్, మేకల శేఖర్, బాల్దూరి ఇందిరా, మాతంగి రేణుక, గుండెపంగు సుస్మిత, సునీత, కపిల్, తదితరులు పాల్గొన్నారు.




ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న జూనియర్ కార్యదర్శులు

గ్రామస్తుల సంకల్పం.. పేదింటికి సాయం

- రామారావు కుటుంబానికి అండగా నిలుస్తున్న దాతలు
- ఫోన్‌పే ద్వారా రూ.2 లక్షలు అందజేత

చిలుకూరు : చిలుకూరులో ఇంటికి పెద్ద దిక్కు చనిపోయి పేదరికంలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి ఆ గ్రామస్తులు ఆర్థికంగా ఆదుకుంటూ మానవత్వం చాటుకుంటున్నారు. వివరాలు.. గ్రామానికి చెందిన వల్లపుదాసు రామారావు ఈ నెల 13న తాటి చెట్టుపై కల్లు గీస్తూ ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి కింద పడి మృతి చెందారు. గ్రామంలో రామారావుకు మంచి పేరు ఉంది. దీంతో పేదరికంలో ఉన్న అతని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులంతా సంకల్పించి ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి రామారావు కుటుంబ సభ్యుల ఫోన్‌పే నంబర్‌ను అందులో పెట్టారు. దీంతో చిలుకూరు గ్రామంతో పాటు హైదారాబాద్, ఆంధ్రా ప్రాంతానికి చెందిన పలువురు, అమెరికాలో ఉన్న పలువురు ఫోన్ పే ద్వారా డబ్బులు పంపుతూ రామారావు కుటుంబానికి చేయూతనందిస్తున్నారు. వారం రోజులుగా సుమారుగా 150 మంది దాతలు స్పందించి రూ. రెండు లక్షల వరకు ఫోన్‌పే చేశారు. కాగా రామారావు కుటుంబానికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ కిషోర్‌కుమార్

నడిగూడెం : ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని కోదాడ ఆర్డీఓ కిషోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. రైతులు తీసుకొచ్చే ప్రతి గింజను కొనాలన్నారు. ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతం, కొనుగోలు కేంద్రం వద్ద మౌలిక వసతులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, సహకార సంఘం సీఈఓ యలమందరావు, కిన్నెర సాయిబాబు, రైతులు ఉన్నారు.

ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోనే బీజేపీ పాలన



సమావేశంలో మాట్లాడుతున్న యాకుబ్

గరిడేపల్లి : ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోనే బీజేపీ పాలన కొనసాగుతుందని సీపీఎం మండల కార్యదర్శి ఎస్కే యాకుబ్ అన్నారు. బుధవారం మండలంలోని అభిరెడ్డిగూడెంలో నిర్వహించిన సీపీఎం ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేందుకు బీజేపీ కుట్ర పన్నుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసేందుకు కార్పొరేట్ సంస్థలతో బీజేపీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు రాంబాబు, నాగరాజు, లచ్చయ్య, హుస్సేన్, సైదమ్మ, లింగయ్య, రామయ్య, నాగరాజు, వెంకటమ్మ, లక్ష్మి, దీనమ్మ, సైదమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చాలనుకోవడం సరికాదు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనుకోవడం సరికాదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. రాజ్యాంగ రక్షణ యాత్ర బుధవారం చింతలపాలెం చేరిన సందర్భంగా స్థానిక దళితవాడలో ఆయన మాట్లాడారు. సీపీఎం నాయకులు వి.సైదులు, పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు బాలచంద్రుడు, ఏసు, శంబయ్య, నాగరాజు, మరియమ్మ పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ కుట్రను తిప్పికొట్టాలి

హుజూర్‌నగర్ : రాజ్యాంగంలో మనువాదాన్ని ప్రవేశపెట్టాలని చూస్తున్న ఆర్ఎస్ఎస్ కుట్రను తిప్పికొట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్.పాండు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ అన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ రక్షణయాత్ర బుధవారం హుజూర్‌నగర్ చేరుకుంది. ఈ సందర్భంగా జాషువానగర్, గోవిందపురం కాలనీలలో జరిగిన యాత్రలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు శీలం శ్రీను, బి.రాంబాబు, డి.అభి, వి.వెంకన్న, పి.గోపి, హుస్సేన్, వీరబాబు, టి.యోనా, భద్రమ్మ, కొండలు, మరియమ్మ, కుమారి, ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : కేవీపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్ర మంగళవారం రాత్రి గరిడేపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి మాట్లాడారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సీఐటీయూ జిల్లా నాయకులు యాకోబు, రవి, త్రిపురం సుధాకర్‌రెడ్డి, రాంబాబు, గోపి, అభి, వెంకన్న తదితరులున్నారు.



హుజూర్‌నగర్ : రాజ్యాంగ రక్షణ యాత్రలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి

రాజ్యాంగం మార్చాలని కుట్ర చేస్తే ఊరుకోం

మేళ్లచెరువు : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తే ఊరుకోమని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ జిల్లా నాయకులు వట్టెపు సైదులు, సైదులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు శంభయ్య, నాగరాజు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడాలి

మఠంపల్లి : రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ తోడ్పాటునందించాలని గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు భూక్యా పాండునాయక్ అన్నారు. బుధవారం కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ రక్షణ ప్రచారయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో మనువాదాన్ని ప్రతిఘటించి రాజ్యాంగ రక్షణచర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు, బాలునాయక్, రన్మియా, కోటయ్య, తదితరులున్నారు.

టీడీపీతో బడుగు, బలహీన వర్గాలకు మేలు



మాట్లాడుతున్న ముత్తినేని సైదేశ్వరరావు

కోదాడరూరల్ : ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరిగిందని ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. బుధవారం అయన నివాంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గురువారం నిర్వహించనున్న చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలను విజయవంతం చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ ఉప్పగండ్ల శ్రీనివాసరావు, చిలుకూరు, అనంతగిరి మండల కన్వీనర్‌లు కొండా సోమయ్య, చాపల శ్రీనివాసరావు, ఉన్నం హనుమంతరావు, కొల్లు సత్యనారాయణ, సహదేవ్, వీరబాబు, మస్తాన్, నాగరాజు, రేవంత్‌రెడ్డి ఉన్నారు.

సిలార్‌మియా మృతి బాధాకరం

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్కే దస్తగిరి తండ్రి ఎస్కే సిలార్ మియా అకాల మృతి బాధాకరమని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని కల్మలచెరువులోని సిలార్ మియా కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి, నాయకులు దాసరి రామకృష్ణ, కడియాల అప్పయ్య, పందిరి నాగయ్య, పోకల ఆంజనేయులు, సైదయ్య, వెంకటరమణ, శంభిరెడ్డి, కృష్ణారెడ్డి, అంజయ్య, నరేష్, నర్సింహారావు, సాంబయ్య, సత్యనారాయణ, బడే మియా, నన్నెసాహెబ్, జలీల్ తదితరులున్నారు.